విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 27, ఫిబ్రవరి 2024

గ్రూప్ 1 అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గ్రూప్ 1 పరీక్ష విధానం మారుస్తామని పాత పద్ధతిలోని పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించడంతో అభ్యర్థులు అయోమయ పరిస్థితికి గురయ్యారని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.కొత్త పద్ధతిలో పరీక్ష నిర్వహించాలని కుదరని పక్షంలో పరీక్ష మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ విద్యార్థి విభాగం నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌కు వినతిపత్రం అందజేశారు. అప్రెంటిస్ విధానం రద్దు చెయాలని ,25 వేలతో డీఎస్సీ ఇవ్వాలనీ ఏఐవైఎఫ్ నాయకులు కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్ష విధానం మార్చి జాతీయస్థాయిలో యుపిఎస్సి నిర్వహిస్తారని, రాష్ట్ర స్థాయిలో ఏపీపీఎస్సీ గ్రూప్ 1 ఉంటుందని అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు పరీక్ష విధానంలో సంస్కరణలు తీసుకొస్తామని గతంలో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే అభ్యర్థుల నుండి అభిప్రాయాలు సేకరించి విద్యావేత్తలతో సంప్రదించి మార్పు చేశామని, కొత్త పరీక్ష విధానం అనుసరించి ప్రాథమిక పరీక్ష జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ కలిపి ఒకే పేపర్ మెయిన్స్ లో తెలుగు ఇంగ్లీష్ రెండు ఆబ్జెక్టివ్ పేపర్లు రాత పరీక్ష డిస్క్రిప్టివ్ విధానంలో నిర్వహిస్తామని సాక్షాత్తు చైర్మన్ సోషల్ మీడియాలో ప్రకటించారన్నారు.నోటిఫికేషన్ వచ్చే ఒకరోజు ముందు చావు కబురు చల్లగా చెప్పినట్లు పాత పద్ధతిలోని పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించడంతో గ్రూప్1 అభ్యర్థులు అయోమయస్థితికి వచ్చారని విచారం వ్యక్తం చేశారు. నాణ్యమైన ఉన్నత విద్య ప్రతిఒక్కరికీ అందాలని పలుమార్లు చెబుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదని వ్యాఖ్యానించారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారే గాని పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే పెట్టిన ఖర్చు వృధా అవుతుందనే ఆలోచన ముఖ్య మంత్రి కి లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 23000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెబుతూ ఐదేళ్ళుగా డీఎస్సీ అభ్యర్థులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 6 వేల వంద ఇవ్వటం, అప్రెంటిస్ విధానం తీసుకు రావడం అన్యాయమన్నారు. ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ళలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారని కాలంతో పాటు, డబ్బు, యువ శక్తి వృధా అవుతోందని ప్రభుత్వ అనాలోచిత విధానాలతో నిరుద్యోగ యువత నిరాశకు గురవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇంతటి మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యో గులే కుల్చుతారని,మెగా డీఎస్సీ ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, ఉపాధ్యక్షుడు మోహన్‌కృష్ణ, జేఏసీ నాయకులు అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించండి

- రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డిని, కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దెదించడమే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేస్తాం
- సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర-రాయదుర్గంఅర్బన్ : రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని, కేంద్రంలో నరేంద్ర మోడీని దించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పేర్కొన్నారు. సోమవారం ఆయన అనంపురంలో జరుగుతున్న బహిరంగ సభకు బయలు దేరుతూ స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కూడా పూర్తిగా అమలుపరచడంలో విఫలం చెందిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువతకి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి 8 ఏళ్ళు అవుతున్న దేశంలో ఎక్కడ ఒక ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్ర విభజన అనంతరం విభజన హామీలు అమలుపరచడంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిగా నట్టేట ముంచేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాకు 28 సీట్లు ఇవ్వండి మీకు ప్రత్యేక హోదా తెస్తాననీ హామీలు ఇచ్చి వైసీపీ ఎంపీలేమో వారి నగ్నసత్యాన్ని చూపించడానికి పనిచేస్తున్నారే తప్ప ఎక్కడ కూడా రాష్ట్ర ప్రయోజనాలు, హామీలు ఇవ్వాలని అడిగిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రానికి చేసిన తీవ్ర అన్యాయాన్ని ఎన్నికల్లో ఎండ గట్టడానికే సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఐక్యతను గెలిపించాలని బహిరంగ సభలో తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గురుస్వామి, దుర్గన్న, తిప్పేస్వామి, నర్సింలు, విద్యార్థి యువజన సంఘాల మహిళా సమైక్య నాయకులు పాల్గొన్నారు.

మీడియా ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడి దుర్మార్గం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ



మాట్లాడుతున్న రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రోగ్రాం కవరేజ్‌కు వెళ్ళిన మీడియా ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ గూండాలు అమానుషంగా దాడి చేయడం దుర్మార్గాన్ని తలపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపై వైసీపీ నాయకులు చేస్తున్న దాడులను రామక్రిష్ణ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడి యాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. శ్రీ కృష్ణపై దాడి రక్తం మరి గించేలా ఉందని, మీడియా హక్కులు హరించేందుకే వైసీపీ నాయకులు దాడి చేశారని విమర్శించారు. శ్రీ కృష్ణపై జరిగిన దాడి కేసులో ఆరుగురు నిందితులు ఉన్నారని, పోలీసులు కేవలం ఒక్కరిని మాత్రమే అరెస్టు చేశారని విచారం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో పోలీసులు వైసీపీ తాబేదార్లుగా మారిపోయారని ఖాకీ దుస్తులు మార్చి వైసీపీ జెండాలు కప్పుకోవాలని విమర్శించారు. పోలీసులు నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని సూచించారు. మీడియా ప్రతినిధులపై దాడిని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎల్డిఎం సత్యరాజ్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్డీఓ జి.వెంకటేష్ ఆవిష్కరించారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా పాఠశాల, డిగ్రీ చదివే విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న చిత్రలేఖనం, వక్తృత్వ, క్విజ్ పోటీలను ఉపయోగించు కోవాలన్నారు. ఎల్డిఎం సత్యరాజ్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీన ఆర్థిక అక్షరాస్య వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా బహుమతుల ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

నూతన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం...

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం నిట్టూరు రైతు భరోసా కేంద్రం, సచివాలయం, లక్షుమ్ పల్లి సచివాలయం, చందన రోడ్డు భూమిపూజ, చందనలో సచివాలయం రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పాలన మీ ఇంటి వద్దకేనని సచివాలయా లైతేనేమి, రైతు భరోసా కేంద్రా లైతేనేమీ ప్రజలకి అందుబా టులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకు డు బాల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ కొట్టే వెంకటరామిరెడ్డి, సర్పంచ్ తలారి అరుణ, రాయల్ చెరువు వైసీపీ సమన్వయకర్త తలారి నగేష్, నిట్టూరు వైసిపి నాయకులు రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని, బాధితులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెల్లవారుజామున మిరప కోతకు వజ్రకరూరు నుండి పాల్తూరు వెళ్తున్న వ్యవసాయ కూలీల వాహనం బోల్తాపడి 40 మంది కూలీలు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన 12 మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప ఎం బాల రంగయ్య నగర కార్యదర్శులు ఆర్వీ నాయుడు, రామిరెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ.200ల కూలీ కోసం వజ్రకరూరు నుండి విడపనకల్ మండలం పాల్తూరు గ్రామానికి కూలీలు వెలుతుండడం కరువు తీవ్రతకు నిదర్శనం అన్నారు.

వ్యవసాయ కూలీలతో వెళ్తున్న బొలేరో బోల్తా

30 మందికి గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం జిల్లా వజ్రకరూరు నుండి విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోమిర్చి కోతకు పని చేయడానికి 40 మందితో వెళుతున్న వ్యవసాయ కూలీలు బొలెరో వాహనం సోమవారం ఉదయం ఉరవకొండ సమీపంలో టైరు పగిలిపోవడంతో వాహనం బోల్తా పడింది ఇందులో ప్రయాణిస్తున్న 25 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి గాయపడ్డ కూలీలను హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వయసు పైబడ్డ మహిళలు కావడంతో అనేకమందికి కాళ్లు, చేతులు విరగడంతో వారి బాధ వర్ణనాతీతంగా మారింది. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. చికిత్స పొందుతున్న కూలీలను రాష్ట్ర నాయకులు రాకెట్ల మధుసూదన్‌రెడ్డి పరామర్శించి గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.

ఆటో బోల్తాపడి మహిళా టీచర్లకు గాయాలు

ఉండబండ వద్ద బోల్తా పడిన ఆటో ..

విశాలాంధ్ర-ఉరవకొండ: విడపనకల్లు మండలం ఉండబండ గ్రామ సమీపంలో సోమవారం ఆటోబోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మహిళ ఉపాధ్యాయినిలు గాయపడ్డారు. స్థానికులు గమనించి వారిని ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అనంతపురం తరలించారు.

గడువులోపు అర్జీలు పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం లో సోమవారం నిర్వ హించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ప్రజల నుంచి 287 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్జీలను గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, మెప్మా పీడీ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జేడీ మధుసూదన్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3న పాట్ 2023 ప్రొఫెషనల్ అడ్వాన్సుమెంట్ టెస్ట్..

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : పాట్ 2023 ప్రొఫెషనల్ అడ్వాన్స్మెంట్ టెస్ట్ మార్చి 3వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30గంటల వరకు పాట్ పరీక్షలు నిర్వహించబడతాయి..అభ్యర్థులకు తెలియజేయడం ఏమనగా వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఈ. ఏపీ.జిఒవి. ఇన్‌లో వారి హాల్ టికెట్‌లను పైతెలుపబడిన వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. రాష్ట్రంలో తిరుపతి, రాజమండ్రి లలో పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు. అనంతపురం జిల్లా నుండి ఎవరైతే అభ్యర్థులు ఉన్నారో వారు తిరుపతిలో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందుగా హాజరు కావాలని జిల్లా విద్యా శాఖ అధికారి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

మెట్టుకు ఇదేం పని..- టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం అతని ఇంటివద్ద మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించడాన్ని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తప్పుపట్టారు. ఏహోదాతో మెట్టు ఆర్పీలను తన ఇంటికి పిలిపించుకుంటారని ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. రాయదుర్గం పట్టణంలో మెప్మా విభాగంలో సేవలందిస్తున్న ఆర్పీలను బలవంతంగా మెట్టు ఇంటికి పిలిపించుకున్నారని ఆరోపించారు. అతనికి పార్టీ పదవి తప్ప ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదా లేదన్నారు. కేవలం అధికార పార్టీలో ఉన్నందువల్లే 'మెట్టు'కు అధికారులు జీ హుజూర్ అంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అధికార దుర్వినియోగమే అవుతుందన్నారు. దీనిపై తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామన్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రపంచం సాంకేతికంగా అభి వృద్ధి చెందుతున్న తరుణంలో ఆ దిశగా సాఫ్టువేర్ రంగంలో కొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలకాలని కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. హంపాపురం సమీపంలోని ఎస్విఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, సాధనాలు (ఎమెర్జింగ్ టెక్నిక్స్ అండ్ టూల్స్ ఇన్ సాఫ్ట్వేర్ టెస్టింగ్)అనే అంశంపై వర్క్ షాప్ ప్రారం భించారు. భవిష్యత్తు ట్రెండింగ్ ఎలా ఉంటుందో ముందే ఆలోచించి సాఫ్టువేర్‌ను అభివృద్ధి చేసే స్థాయికి రావాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవింద్రరెడ్డి, ఎండీ వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, సీ.ఈ.ఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, ఏఓ వెన్నపూస వెంకట శివారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయ భాస్కర్, సీఎస్ఈ విభాగాధిపతి రంగస్వామి, సీఎస్డీ విభాగాధిపతి షరీఫ్, సీఎస్ఎం విభాగాధిపతి బాలాజీ పాల్గొన్నారు.

మార్చి3న పల్స్ పోలియోను విజయవంతం చేయండి ..

విశాలాంధ్ర-శెట్టూరు : మార్చి మూడవ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని డాక్టర్ వేణు కార్తీక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వెలుగు సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. మార్చి మూడవ తేదీ నుండి దేశవ్యాప్తంగా 0-5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ, తప్పక పల్స్ పోలియో చుక్కలను వేయాలని తెలిపారు. ఇందుకు మండల వ్యాప్తంగా 44పల్స్ పోలియో బూత్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆ కేంద్రాల్లో ఆ పరిధిలో ఉన్న చిన్న పిల్లలందరికీ కూడా తప్పక టీకాలు వేయించాలని తెలిపారు. తల్లిదండ్రులు గమనించి, పిల్లలను తీసుకొని వెళ్లి పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలియజేశారు. తదుపరి నాల్గవ 5వ తేదీలలో ఇంటింటికీ తిరిగి, పూర్తి దశలో కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శోభలత పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్వైజర్ లీలావతి, హెల్త్ అసిస్టెంట్ కుమార్, రాయుడు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ

విశాలాంధ్ర-ఉరవకొండ: మార్చి 2,4, 5వ తేదీన జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం గురించి రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ప్రతి కేంద్రంలో 4 సభ్యుల బృందం ఉండి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.. 3 తేదీ కేంద్రంలో చుక్కలు వేస్తారని 4,5వ తేదీలలో ఇంటింటా తిరిగి నిర్వహిస్తారని చెప్పారు. శనివారం ర్యాలీ నిర్వహించి దప్పు వేయాలన్నారు.

28న హలో మాదిగ

చలో గుత్తికి తరలిరండి ...

విశాలాంధ్ర-కూడేరు: అనంతపురం జిల్లా గుత్తి నియోజకవర్గం గుత్తిలో జరిగే ఈనెల 28న హలో మాదిగ చలో గుత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ పాల్గొంటారని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై ఫిబ్రవరి 6, 7,8 తేదీలలో సుప్రీం కోర్టులో జరిగిన విచారణను అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ త్వరలో జరగబోతున్నదని సాంకేతకాన్ని ఇంక మనం చేయాల్సిన పోరాటాల గురించి ఏ విధంగా వర్గీకరణ పూర్తిస్థాయిలో సాధించుకోవాలనే అంశంపె మాదిగ ఉప కులాల ప్రజలకు తెలియ జేయదానికి ఈనెల 28-న గుత్తి పట్టణం సితార కళ్యాన మండపంలో ఉమ్మడి జిల్లాల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. మార్చి 9వ తేదీన జరిగే హలో వికలాంగ్ చలో అమరావతి కార్యక్రమంపై అన్నగారు ప్రసంగిస్తారని , ఉపకులాలతో పాటు వికలాంగులు కూడా తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వీహెచ్పిఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పాల ఈశ్వరయ్య, మహిళ కమిటీ నాయకురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డిపల్లి పాల్గొన్నారు.

ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించండి..

విశాలాంధ్ర- ఉరవకొండ: ఎరుకుల కకులస్తుల కులదైవం అభినవ ఏకలవ్యుడు విగ్రహాన్ని ఉరవకొండ పట్టణమునందు ప్రతిష్టించి ఆవిష్కరించు కోవడానికి బహిరంగ ప్రదేశాల్లో స్థలాన్ని కేటా యించాలని సోమవారం ఉరవకొండ తాహసీల్దార్‌కు ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. సమావేశంలో ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలే గుండ్ల శేఖర్, ఎరుకుల సేవా సంఘం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సాకే వసంత్, ఉరవకొండ నియోజకవర్గ ప్రధాన కార్య దర్శి సాకే పురుషోత్తం, పట్టణ కమిటీ అధ్యక్షుడు వీరేంద్ర, వై.రాము, నియోజవర్గ నాయకులు సుబ్బ రాయుడు, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం దొంగిలించిన కేసులో పట్టుబడ్డ దొంగలు ..

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని కూర్మాజిపేట గ్రామం నందు 2023 సంవత్సరం నవంబర్ నెలలో పట్టపగలు తాళం వేసి ఉన్న శ్రీనివాసులు ఇంటిలో ఐదు తులాల బంగారం దొంగతనం చేసిన కేసులో ముద్దాయిలు యాడికి గ్రామానికి చెందిన అయిన జోగి రాజా, అనంతపురం నగరానికి చెందిన షేక్ ఇబ్రహీం లను పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. వీరిపై నేరం రుజువైనందున తాడపత్రి జె ఎఫ్‌సిఎం చంద్రశేఖర్ రెడ్డి ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. కేసులో పోలీసులు చాకచక్యంతో వ్యవహరించిన తీరును ఎస్పీ అన్బురాజన్ యాడికి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

పోలీస్ స్పందనకు 134 పిటీషన్లు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన 'స్పందన " కార్యక్రమానికి, గ్రామ సచివాలయాల నుండి జూమ్ ద్వారా 134 పిటీషన్లను ఎస్పీ స్వీకరించారు. విచ్చేసిన ప్రతీ పిటీషనర్‌తో ఎస్పీ మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803కు తెలియజేయవచ్చు అన్నారు. ప్రజలకు సైబర్ క్రైమ్‌కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.గోవ్.ఇన్ ద్వారా, టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో ఎస్పీ సి.ఐ ఇందిం పాల్గొన్నారు.

సేద్యం పనులు చేస్తుండగా ఎద్దు మృతి

విశాలాంధ్ర- బొమ్మనహాల్ : మండలంలోని కొళగనహళ్లి గ్రామం లో సేద్యం పనులు చేస్తుండగా ఒక ఎద్దు మృతి చెందిన ఘటన సోమ వారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు.. హరిజన రామాంజనేయులు అనే రైతు మూడెకరాల ఫలంలో పత్తి పంట సాగు చేసేందుకు సేద్యం పనులు చేస్తున్నాడు. అకస్మాత్తుగా ఎద్దు కుప్పకూలిపోయి మృతి చెందిందని తెలిపారు. ఆరు నెలల క్రితం రూ.1.60 లక్షలు పెట్టి రెండు కొనుగోలు చేశానని, ఇప్పుడు ఒక ఎద్దు మృతి చెందడంతో రూ. 80 వేలు నష్టం జరిగిందని బాధిత రైతు రామాంజనేయులు తెలిపారు.

కారు ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-పామిడి: మండలం గజరాం పల్లిలోని ఇండస్ట్రియల్ వద్ద 44వ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని వెనక నుండి కారు ఢీకొట్టింది ఈ ప్రమాదంలో జికొట్టాల చెందిన శివ(21) మృతి చెందాడు. నీలురు గ్రామానికి చెందిన సురేష్ గాయాలుకాగా గవర్నమెంట్ హాస్పిటల్ అనంతపురానికి తీసుకువెళ్లారు, సోమవారం గుత్తి పట్టణంకి కాయగూరల మార్కెట్ వెళ్లారు పని ముగించుకొని ద్విచక్ర వాహ నంపై తిరుగుప్రయాణం కాగా గజరంపల్లి వద్ద కారు ఢీకొట్టింది

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 27, ఫిబ్రవరి 2024

పరిగి మండలంలో ఊపందుకున్న కాంగ్రెస్

- షర్మిల సభకు 40 వాహనాల్లో తరలిన పార్టీ కార్యకర్తలు
- ఉప్పొంగిన నూతనోత్సాహం

విశాలాంధ్ర-పరిగి : వైయస్ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అవసాన దశలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు ఊపుఅందుకుంటోంది. అనంతపురం కేంద్రంగా కాంగ్రెస్ అధిష్టానం నిర్వహించిన చలో అనంతపురం రాష్ట్ర పునర్నిర్మాణ సభకు పరిగి మండలం నుండి సోమవారం దాదాపు 40 వాహనాల్లో ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటీ శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మండల కేంద్రంలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం సభకు బయలుదేరి వెళ్లారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం దిక్కులేని అనాథగా మిగిలిపోయిన కాంగ్రెస్ పార్టీకి షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన అనంతరం నూతన జవసత్వాలు పొంది కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఉరకలేస్తోందని తెలిపారు.

చేతులు శుభ్రం చేసే యంత్రం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో నూతనంగా చేతులు శుభ్రం చేసుకునే యంత్రాన్ని సోమవారం కమిషనర్ రాముకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ హ్యాండ్ వాష్ మిషన్ కరోనా రాకుండా ఉండేందుకు ఏర్పాటు చేశామని, మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజలు, అధికారులకు, సిబ్బంది తప్పనిసరిగా చేతులు కడుక్కొని కార్యాలయం లోకి రావాల్సి ఉంటుందని తెలిపారు. దీనివలన కరోనాను కట్టడి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెప్మా తరఫున ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీకి పంపిణీ చేసిందని తెలిపారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధు సూదన్‌రెడ్డి, టీపీఆర్ఓ సుబ్బరాయుడు, సీఎంఎం వెంకటేశులు, సమైక్య లీడర్లు సిబ్బంది, మున్సిపల్ ఈఈ- సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

సోమందేపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అధికార పార్టీకి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు అనుచరులు, అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని ప్రభుత్వ అధికారులు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారని పేదవాడు రెండు సెంట్లు ఇంటి స్థలం అడిగితే నానా సాకులు చెప్పి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని, అదే అధికార పార్టీకి చెందిన వారికి ప్రభుత్వ భూములు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేసి ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలము ఇవ్వాలని అన్నారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల నెరవేరలేదని అధికార పార్టీ లక్షల ఇల్లు పేదలకు కట్టించామని ఉత్తిత్తి ప్రచారం చేసుకుంటున్నారని పేదలకు ఏర్పాటుచేసిన ఇంటి స్థలాలు వైసీపీ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని నిజమైన లబ్ధిదారులు ఉండడానికి ఇల్లులేక బాడుగలు కట్టలేక లబోదిబోమంటున్నారని నక్కల గుట్టలో ఆక్రమణకు గురైన ఇంటి స్థలాలను ప్రభుత్వ అధికారులు జప్తు చేసుకొని నిజమైన పట్టాదారులకు ఇవ్వాలని కోనేరు రంగారావు భూ సిఫారసులు అమలు చేయాలని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలంతో కూడుకున్న ఇళ్లు కట్టించాలని నక్కల గుట్టలో పట్టా ఉన్న లబ్ధిదారులు పలు మార్లు ఆఫీసులో చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిం దని లబోదిబోమంటున్నారని ఇప్పటికైనా తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ చాంద్ బాషా, గంగులమ్మ, అంజనమ్మ, కవిత, రెడ్డమ్మ, వెంకట లక్ష్మమ్మ, అంకన్న తదితర ఇల్లులేని నిరుపేదలు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో వర్చువల్ ద్వారా ఆధునికీరణ పనులకు ప్రధాని శంకుస్థాపన

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రైల్వేస్టేషన్లో అత్యధిక ఆధునికీకరణ పనుల కోసం ఢిల్లీ నుండి ప్రధానమంత్రి మోడీ వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా రైల్వేటేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని రైల్వేటేషన్ మేనేజర్ నరసింహనాయుడు తదితర అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దలవాయి చలపతి రావు, జాతీయ అవార్డు పొందిన తోలుబొమ్మలాట కళాకారుడు చిదంబ రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి గోట్లూరు చంద్ర ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు.

అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్లో రాష్ట్రవ్యాప్తంగా 72 రైల్వే స్టేషన్లకు 9.138 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందులో ధర్మవరం రైల్వే స్టేషన్‌కు 8.64 కోట్లు కేటాయించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.. ఈ నిధులతో ధర్మవరం రైల్వేస్టేషన్ మరింత నూతన శోభ సంతరిం చుకోవడంతో పాటు మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో కొన్ని రైల్వేటేషన్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం వలన అంతరాయం లేకుండా ప్రయా ణాన్ని కూడా సాగించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా రోడ్లపై వాహనాల రాకపోకలకు అవాంతరాలు ఏర్పడవని, సౌకర్యంతమైన మార్గంగా అండర్ బ్రిడ్జిలు నిలుస్తాయని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వందేమాతరం రైలును నడుపుతోందని తెలిపారు. తొలుత విద్యార్థుల చేత డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. స్టేషన్ మాస్టర్ చెల్లా నరసింహనాయుడుతో పాటు ఆర్పీఎఫ్సిఐ బోయకుమార్ జీఆర్పి సిఐ నాగరాజు ఎస్సై గోపికుమార్ వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం సీపీఐ నారా యణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విద్యుత్తునిచ్చి పంటలను కాపాడండి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి రైతుకు విద్యుత్తును అందించి పంటలను కాపాడాలని కోరుతూ బిజెపి నాయకులు ట్రాన్సుకో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు అంబటి సతీష్ కుమార్, డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, గుండా పుల్లయ్య, తుంపర్తి పరమేష్, గోట్లూరు చంద్ర పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల విద్యుత్ కార్యాలయంలో అధికారులతో చర్చించి వినతిపత్రాన్ని అందజేశారు. వ్యవసాయ బావుల వద్ద పంటలు సాగు చేసే రైతులకు తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసి పంటలను కాపాడాల్సిన బాధ్యత ట్రాన్సుకో అధికారులదేనని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు 9 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని రైతులను మోసం చేసిందని తెలిపారు. విద్యుత్ అధికారులు ఐదు గంటలు మాత్రమే అరకొరగా విద్యుత్తును సరఫరా చేయడంలో రైతులు ఎంతో నష్టపోతున్నారని తెలిపారు.

ఆకట్టుకున్న లలిత నాట్య కళానికేతన్ నాట్యం

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లా గుంతకల్లులోని వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ వాగ్దేవి షకలకళా సమస్త వారు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన, నృత్య నీరాజనం కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య ఆచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ శిష్య బృందం నాట్యములు అందరినీ ఆకట్టుకున్నాయి. రామ లాలిత్యతోపాటు 12 మంది పాల్గొని నటించి "నటరాజ నర్తన నంది" అవార్డులను పొందారు. గురువు బాబు బాలాజీకి కాశీ విశ్వేశ్వర అవార్డుతోను కమలా బాలాజీ రామ లలిత్యాలకు శివపాద నర్తనం అనే అవార్డుతో ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు నాగేంద్ర యాదవ్ ఆలయ అధ్యక్షుడు భాస్కర్ చేతులు మీదుగా అందుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని బాబు బాలాజీ తెలిపారు. బాబు బాలాజీ, కమలా బాలాజీ రామ లలితతో పాటు శిష్య బృందం నోబితా, దక్ష, మహాలక్ష్మి, మానస, యోగిత, విష్ణు ప్రియ, లిఖిత, ఈసా, నేహానందన, జయ కార్తికేయ, దేవాన్సీ, నవీషా, వెంకట, హిమశ్రీ లు కూడా పాల్గొని అవార్డులు పొందారన్నారు. ధర్మవరం ప్రతిష్టను ఇనుమడింపజేసిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ బృందం వారికి పట్టణ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రమశిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్య మంచి ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని వాసవి బాలికల కళాశాలలో ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లా డుతూ ఇష్టపడి, కష్టపడి చదివినప్పుడే విద్య అందరికీ వర్తిస్తుం దని, విద్యపై నిర్లక్ష్యం ఉంటే భవిష్యత్తు శూన్యం అవుతుందని తెలిపారు. కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చేలా చదువుపైన సాధన ఎంతో అవసరమని తెలిపారు. వాసవి బాలుర కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మంచి విజయ అవకాశాలు గల వేదికపై విద్యార్థులు ఉండాలని పరీక్షలలో ఒత్తిడిని జయించే శక్తిని మీరు సంపాదించుకోవాలని తెలిపారు.

అబాకస్ వేదిక్ మాథ్స్‌లో ప్రతిభ..

విశాలాంధ్ర-ధర్మవరం : విశ్వం ఎడ్యుకేట్ స్కూల్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మాథ్స్ జిల్లా లెవెల్ కాంపిటీషన్లో ధర్మవరం పట్టణంలోని రూపా రాజా పీసిఎంఆర్ విద్యార్థులు ప్రతిభ కనపరచడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ, చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జిల్లా లెవెల్ కాంపిటీషన్లో స్టార్ జూనియర్ లెవెల్ 3 లో రెండవ తరగతి చదువుతున్న ఆపియా మొదటి బహుమతి కాగా, సీనియర్ లెవెల్ రెండు ఐదవ తరగతి చదువుతున్న సాయి సమీత రెండవ బహుమతిని, స్టార్ జూనియర్ లెవెల్ ఒకటిలో ఒకటి వ తరగతి చదువుతున్న ఉష్షశ్రీ మూడవ బహుమతిని సాధించడం జరిగిందన్నారు. అనంతరం హర్షవర్ధన్ రూపు రాజా కృష్ణతోపాటు జగదీష్, కరస్పాండెంట్ నాగ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి ,ఉపాధ్యాయ బృందం, తోటి విద్యా ర్థులు తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు తమను తాము మలుచుకోవడం జరిగిం దన్నారు. అదేవిధంగా గణితములో తమ తెలివితేటలతో క్యాలిక్యులేటర్ కన్నా ముందు ఉండాలని తెలిపారు విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసి గణితము మంచి ప్రతి ఘనపరిచిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

పెన్షన్ల నూతన నిబంధనలు వెంటనే రద్దు చేయాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మికులకు నూతన పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నిబంధనలను వెంటనే రద్దుచేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి కలసి స్థానిక ఆర్డిఓ. వెంకట శివారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన చేనేత కార్మికులకు పింఛన్లను మంజూరు చేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో తమకు జనవరి నెల నుంచి చేనేత పెన్షన్ వస్తుందని సంతోషపడిన కార్మికులందరూ కూడా నిరాశకు గురి కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం చేనేత కార్మికులు పెన్షన్ పొందాలంటే, రెండు సంవత్సరాల పాటు చేనేత వస్త్రాలకు ఉపయోగించే వార్పులు, రేషన్ కొనుగోలుకు సంబంధించిన జీఎస్టీ బిల్లులు, ఆన్లైన్ ద్వారా వేతనాలు పొందుతున్నట్లు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరి అని చెప్పడం బాధాకరమని వారు తెలిపారు. కొత్త నిబంధనలను రద్దుచేసి 45 ఏళ్లకే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు ఆదినారాయణ, బాబు, శ్రీధర్, శ్రీనివాసులు, చట్టా గంగాధర్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో పోటీ చేసేది నేనే.. టీడీపీ జెండా ఎగరవేసేది కూడా నేనే

- వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ : గత కొన్ని రోజులుగా ధర్మవరం నియోజకవర్గంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారని.. ఇక్కడ పోటీ చేసేది నేనే. టిడిపి జెండా ఎగురవేసేది కూడా నేనేనని నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో వాల్మీకుల ఆత్మీయ సమావేశం అట్టహాసంగా సాగింది, ముందుగా వాల్మీకులు భారీ ప్రదర్శన నిర్వహించారు పరిటాల శ్రీరామ్ కు ముదిగుబ్బలో ఘన స్వాగతం లభించింది. నాయకులతో కలిసి ఆయన వాల్మీకి విగ్రహానికి నివాళులర్పించారు అనంతరం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు, శ్రీరామ్ మాట్లాడుతూ వాల్మీకులకు ఒక చరిత్ర ఉందని. సమాజానికి నాగరికత నేర్పింది వాల్మీకులేనని గుర్తు చేశారు. అసలు వాల్మీకి మహర్షికి ఆ పేరు ఎలా వచ్చిందన్నది శ్రీరామ్ వివరించారు. కుటుంబ బాంధవ్యాల గురించి గొప్పగా చెప్పిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని అన్నారు. పరిటాల కుటుంబానికి బోయ కులస్తులకు చాలా అవినాభావ సంబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు పరిటాల శ్రీరాములుని హత్య చేసిన సమయంలో బోయ రామాంజ నేయులు కూడా ప్రాణత్యాగం చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నా కుటుంబం వేరు.. వాల్మీకి కులస్తులు వేరు కాదని శ్రీరామ్ స్పష్టం చేశారు ఆ రోజు నుంచి నేటి వరకు అండగా నిలుస్తూ వచ్చారని. వచ్చే ఎన్నికల్లో కూడా ఒక సైన్యంలో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశమంతా వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉంటే ఒక రాయలసీమలో మాత్రం బీసీలుగా ఉన్నారని అన్నారు. వాస్తవంగా బోయలు చాలా వెనుకబడి ఉన్నారని.. వారికి ఆర్థికంగా ఇతర వాటిపరంగా చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. గత టిడిపి హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం దానిని పట్టించు కోకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. టిడిపి అధికారం లోకి వచ్చిన తర్వాత చంద్రబాబు దీనిపై కచ్చితంగా దృష్టి సారిస్తారని. హామీ ఇచ్చారు.

కమనీయం.. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

కార్యక్రమంలో పాల్గొన్న శివమాలధారులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో మార్చి 5వ తేదీ మంగళవారం సాయంత్రం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ, ఆలయ యజమానులు, శివదీక్ష మాలధారణ కమిటీ, కల్యాణోత్సవ ఉభయ దాతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో శివదీక్ష మాలధారణ వారిచే కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ద్వారకనాథ్ శర్మ మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ యజమా నులు, కల్యాణోత్సవ ఉభయ దాతలు, భక్తాదుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరము ఈ కళ్యాణ ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళ్యాణ ఉత్సవ వేడుకల తర్వాత అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. మార్చి 6వ తేదీ బుధవారం సాయంత్రం పట్టణ పురవీధుల గుండా గ్రామసభ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి మార్చి 8వ తేదీ శుక్రవారం మహా శివరాత్రి కార్యక్రమం ఏర్పాట్లు కూడా సర్వం సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. కావున భక్తాదులు ఈ కళ్యాణోత్సవ వేడుకలతో పాటు గ్రామోత్సవం, మహాశివరాత్రి, కార్యక్రమాలను తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో శివమాలధారులు పాల్గొన్నారు.

పంటలను కాపాడండి - రైతాంగాన్ని ఆదుకోండి...

విశాలాంధ్ర-ముది గుబ్బ : ముదిగుబ్బ మండల వ్యాప్తంగా వ్యాప్తంగా విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని, కరెంటు కష్టాలను తొలగించి పంటలను కాపాడాలని రైతాంగం కోరుతోంది. రైతుల పక్షాన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు సోమవారం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు ఎప్పుడూ లేనివిధంగా కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. బోరు బావుల్లో నీరు ఉన్నప్పటికీ విద్యుత్ కోతల కారణంగా రైతులు తాము సాగు చేసిన పంటలకు నీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా చేసి పంటలను కాపాడాలని, ముదిగుబ్బ, మండల విద్యుత్ అధికారులను వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో కంటగాని నారాయణ స్వామి, దేవేందర్ రెడ్డి, గణపర్తి లక్ష్మీనారాయణ, బాల భాస్కర్, జయకృష్ణ, ల్యాబ్ నారాయణ స్వామి, భాస్కర్‌లో కేష్, దిలీప్ పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం ఎక్కడ జగన్ ?

పెనుకొండ టీడీపీ అభ్యర్థి సవితమ్మ ఫైర్

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రంలో జె.బ్రాండ్ మద్యం ఏరులై పారుతోందని, జగన్ మోహన్‌రెడ్డి మద్యం ఎప్పుడు నిషేధిస్తాడని టీడీపీ అభ్యర్థి సవితమ్మ అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలన, జగన్ కుట్ర పూరిత రాజకీయాలపై ఫైర్ అయ్యారు. జగన్ ఓ నియంత అని, తన సొంత బాబాయ్ నే హత్య చేయించిన ఘనత, సొంత అమ్మ, చెల్లిని బయటకు నూకేసాడని, ఇక రాష్ట్రంలోని మహిళలను అతను ఎం గౌరవిస్తాడు అన్నారు సీఎం తన సొంత ఇంటి సమీపంలోనే మహిళలపై దాడులు జరిగిన, మాన భంగాలు జరిగిన అవేమీ కనపడలేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే దశల వారీగా మద్యపాన నిషేధం చేసి మహిళలకు అండగా ఉంటామని ఓట్లువేయించుకొని అధికారంలోకి వచ్చాక ద్రోహం చేశాడని మండి పడ్డారు. ఎన్నికల్లో తెదేపా జనసేన కూటమి అఖండ మెజారిటీతో 175 స్థానాల్లో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవుతారని, పెనుకొండలో కూడా అత్యధిక మెజారిటీతో టీడీపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

విద్యుత్ సమస్య లేకుండా చూడండి

విశాలాంధ్ర-బత్తలపల్లి: ప్రస్తుతం వేసవకాలం దగ్గర పడుతున్న సమయంలో విద్యుత్ అధికారులు వేలపాలా లేకుండా వ్యవసాయానికి విద్యుత్తు సక్రమంగా సరఫరా చేయకుండా ఉన్నారని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం అందించారు. సోమవారం బత్తలపల్లి శివయ్యను మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, నెట్టెం రామకృష్ణ, ఆకుల ఆదిశేషు, మాలపాటి సందీప్, రామలింగం, ప్రభా కర్ చౌదరి, ఆంధ్ర శేఖర్ నాయుడు తదితరులు పాల్గొని మాట్లా డుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సరఫరా చేయ కుండా ఉన్నారన్నారు. వేలపాలాలేని సరఫరాతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

చెరువులోకి చేపల విడుదల ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చెరువులో 1.38 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వదిలారు. ఈ కార్యక్రమం మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీఎంఎస్‌వై పథకం ద్వారా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులో చేప పిల్లలను వదలడం వలన నాలుగైదు నెలల్లో అవి పెద్దవి కావడంతో పాటు చేప పిల్లల ఉత్పత్తి పెరిగి చెరువు సంఘం సభ్యులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. తదుపరి చెరువు సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ మత్స్యశాఖ పర్యవేక్షకులు జ్యోతి, అసిస్టెంట్ హ్యాపీబా, సొసైటీ అధ్యక్షులు రాజప్ప, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, సహాయకుడు బోయ శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు నాయకులు తొండ మాల రవి, బోయ నర్సింహులు, వడ్డే శ్రీనివాసులు, రంగుల నారాయణ, నారాయణస్వామి, బోయ రాజా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు కాక వికలాంగుడు భిక్షాటన..

విశాలాంధ్ర-అమడగూరు: తుమ్మల పంచాయతీ మలక వారిపల్లి ఎగువ తాండకు చెందిన రఘు నాయక్ సన్నాఫ్ బజ్జ నాయక్ ప్రమాదవశాత్తు సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు పడి కాలు విరిగిపోయింది. ఆయన భార్యకు కూడా కాలు విరిగిపోవడంతో ఇద్దరు చిన్నారులతో కుటుంబ పోషణ భారమై భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నారు. పెన్షన్ మంజూరు చేయాలని 15 నెలల నుండి ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సచివాలయం వాలెంటీర్ల వద్దకు అనేకమార్లు తిరిగినా కనికరం చూడకుండా రేపు నెలలో వస్తుందంటూ తిప్పుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. తన వద్ద కొంత సొమ్ము తీసుకొని కూడా నాకు పెన్షన్ మంజూరు చేయలేదని కన్నీరు మున్నీరయ్యాడు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

చత్రపతి శివాజీ బ్యానర్ చించారని లేపాక్షిలో ఆందోళన..



విశాలాంధ్ర లేపాక్షి : చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా లేపాక్షిలో పెద్దఎత్తున ఏర్పాటుచేసిన బ్యానర్లను ఆదివారం రాత్రి కొంతమంది ఆకతాయిలో చించి వేయడంతో సోమవారం ఉదయం బిజెపి చత్రపతి శివాజీ సైన్యం ఆర్ఎస్ఎస్ హిందూ సంఘం నాయకులు పెద్దఎత్తున బస్టాండ్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. బ్యానర్లు చించిన వారిపై వెంటనే కఠినంగా చర్యలు తీసుకోవాలని. బ్యానర్లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని డిమాండ్ చేయడంతో పోలీసులు నచ్చజెప్పి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయగా తిరిగి సాయంత్రం చించిన వారిపై చర్యలు తీసుకొని ఎంతవరకు నిరసన వీడేది లేదని.. నాయకులకు భీష్మించడంతో పోలీసులు పరిస్థితి అదుపు చేశారు. నాయకులందరూ కలిసి తిరిగి అదే స్థానంలో చత్రపతి శివాజీ బ్యానర్లను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై ఓ సామాజిక వర్గానికి చెందిన కొందరిపై ఫిర్యాదు చేసినట్టు సమాచారం..

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 27,ఫిబ్రవరి 2024

నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం

ఇళ్ల పట్టాల పంపిణీలో ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమయన్వకర్త మెట్టు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీసుకొచ్చిన నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో నవశకం వచ్చిందని ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమయన్వకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లో సోమవారం 1537 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ అందజేస్తుందన్నారు. గతంలో ఒకే ఇంటి పట్టాన్ని వేరు వేరు పేర్ల మీద నలుగురికి పొజిషియన్ సర్టిఫికేట్లు ఇచ్చేవారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హత ఉంటే చాలా ఇంటి పట్టాలు మంజూరు చేసి వారి పేరున రిజిస్ట్రేషన్ కూడా చేయిస్తున్నారు. అది కూడా ఎలాంటి రాజకీయ ప్రమేయంలేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇళ్లను నిర్మించి ఇవ్వాడానికి ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్కచెల్లెమ్మలందరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. గృహ నిర్మాణాలతో పాటు విద్యుత్, తాగునీరు, రోడ్లు,ట కాలువలు నిర్మించి కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మెట్టు తెలిపారు. పేదలందరికీ ఇళ్లు వస్తాయని,ఏ ఒక్క పేదవాడు ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమ పథకాల్లో భాగంగా పేదలకు పింఛన్లు, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, కాపునేస్తం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జలకళ, జగనన్న తోడు, సున్న వడ్డీ తదితర పథకాలతో పేదలను ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. గత టీడీపీ కాలంలో పింఛన్లు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీల ఇళ్ల వద్దకు వెళ్లి వాళ్ల కాళ్లు పట్టుకోవలసిన పరిస్థితి ఉండేదని, పచ్చనేతలు కండీషన్లు విధించి పింఛన్లు మంజూరు చేసేవారని ఆయన విమర్శించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలేదని, కేవలం అర్హత ఉంటే ఎంతమందికైనా ఎవరికైనా పింఛన్లు మంజూరు అవుతున్యాన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, వైకాపా నాయకుడు గౌని ఉపేంద్ర రెడ్డి, వైకాప మండల కన్వీనర్ రామాంజనేయులు, వైకాపా నాయకులు పయ్యావుల సత్తెన్న, పరమేశ్వర, జయరాం రెడ్డి, నాయుడు, ఎంపీడీవో విజయమ్మ, సర్వే డిటి సుజాత, విఆర్ఓ తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

విశాలాంధ్ర - బత్తలపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహంకారంతో పరిపాలన కొనసాగిస్తున్నాడని ఐదేళ్ల వైసిపి అహంకార పాలనకు స్వస్తి పలుకుదామని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు.సోమవారం బత్తలపల్లి మండలంలోని డీ.చెర్లోపల్లి,పత్యాపురం, ఎగువ తాండ, దిగువతాండ, గ్రామాలలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ మేనిఫెస్టో కరపత్రాలు అందించి ప్రజలకు పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ త్వరలో మంచి రోజులు వస్తాయని.. తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచుల వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని వారికి వచ్చే నిధులు లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్గా మార్చాలని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, జిల్లా రైతు సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి గంటాపురం జగ్గు, క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు చల్ల శ్రీనివాసులు, ధరూర్ శేఖర్, పురుషోత్తమ నాయుడు, తాళ్లూరు సతీష్, వాసు, కృష్ణమూర్తి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చిదంబర రెడ్డి, రాగే నాయక్, టీకే నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రవి, బుజ్జి, చంద్రశేఖర్, మోహన, మధు, ఈశ్వరయ్య, శంకర్, పెద్దన్న, రామకృష్ణ, నారప్ప, సాంబశివుడు, విశ్వనాథ్, చౌదరి, నారాయణ స్వామి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మంచినీరు పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గొడిసిలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాళ్ల రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సోమవారం జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికి మంచినీరు అందించుటకు పైప్ లైన్ నిర్మాణ పనులకు వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నిర్వాహకులకు సూచించారు. జల జీవన్ మిషన్ పథకం క్రింద ప్రతి ఇంటి ఇంటింటికి త్రాగునీటి కోసం జల జీవన్ మిషన్ ఇంటింటికి మంచినీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ బండి వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ నారాయణ, విద్య కమిటి చైర్మన్ వన్నూరస్వామి, రామకృష్ణ రెడ్డి, అశోక్,శారద, బండి భీమరెడ్డి, తమ్మినేనీ భిమరెడ్డి, కురుబ అంజనేయ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎర్రిస్వామి, మంజునాథ్, రమేష్, గుడ్దం రామిరెడ్డి, టైలర్ మల్లికార్జున, రాజుల రామిరెడ్డి, జ్ఞానమూర్తి ఆచార్య,శివ నడపన్న, జంభన్న, కురుబ రమేష్,బసవరాజు,కె.దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మల్టీ ఆసుపత్రి ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని రాయచోటి రోడ్డులో బత్తల కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న చంద్రహాస్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని నూతన వైద్య పరికరాలను పరిశీలించిన ఆయన రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతూ వారు వైద్యుల చెంతకు చేరుకోగానే సగం ఊరట చెందుతారని అందుకే వైద్య నారాయణ హరి అని మన పెద్దలు ఏనాడో చెప్పారన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం పేదల బాలిక సంజీవని అయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా మానవతావాదిగా పేరు సంపాదికొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదిక్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణ పల్లి తండా కు చెందిన శివ కుమార్ నాయక్ ఆదివారం మరణించడంతో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలమేరకు, మండల నాయకులు సోమవారం అడవి బ్రాహ్మణపల్లి తండాకు వెళ్లి, శివ నాయక్ మృతదేహానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల నాయుడు, వినోద్ బాబు, చరణ్ కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి శంఖారావం

విశాలాంధ్ర - అగళి : హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ మడకశిర నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఈరలక్కప్ప అగళి మండలం పి.బాడిగే రా గ్రామం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.గ్రామం లోని శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వైకాపా నేతల ఇంటింటికి వెళ్లి త్వరలో జరగబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం హెచ్డి హళ్లి గ్రామానికి వెళ్లి స్థానిక నేతలను కలుసు కుని ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తనకు ఓట్లువేసి గెలిపిస్తే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మడకశిర నియోజక వర్గాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. తోనాసనపల్లి గ్రామం లోని పాఠశాలను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అదేవిదంగా కేంకేరా గ్రామం లో రాగి పొలం లో పని చేస్తున్నా కూలీల తో మాట్లాడి శాంతమ్మ కొడవలి తో రాగి పంట ను కోసారు. ఈర లక్కప్ప ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ల వెంట మండల కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మహేంద్ర, జిబి శివకుమార్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగ గౌడ్, సీనియర్ అడ్వకేట్ గోవర్ధన్ రెడ్డి, స్థానికవైకాపా నేతలు సురేష్, సతీస్, సర్పంచ్ మధు, రామకృష్ణప్ప, కృష్ణప్ప, నన్నమ్మ, రంగప్ప, ఉన్నారు.

సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలోని ఒకటవ వార్డులో సూఫీ శర్మస్ వలి జెండా కట్ట వద్ద నుంచి గర్ల్స్ హైస్కూలు వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. రూ.5 లక్షలు పంచాయతీ నిధులతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, జెడ్పిటిసి పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చంద్రమ్మ, బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, ఓబన్న, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, వార్డు సభ్యుడు శర్మస్, కోఆప్షన్ పామిడి సలీమ్, వైస్సార్సీపీ నేతలు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు పి హెచ్ డి పట్టా ప్రధానం

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని పురపాలక సంఘంలోని శ్రీమతి ఇందిరాగాంధీ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యా యులుగా సేవలందిస్తున్న కడియాల. అనిల్ కుమార్ శ్రీకృష్ణ విశ్వ విద్యాలయం వారు జారీ చేసిన ఎస్కేయూ ఫలితాలలో 2016 నందు "జీ"వ ర్యాంకు సాధించి ఆర్థిక శాస్త్ర విభాగం నందు పార్ట్ టైంలో పీహెచ్డీ అభ్యసించారు. 2017 న ప్రవేశం పొందడం' జరిగింది. అందులో భాగంగా ప్రొఫెసర్ డాక్టర్ జి వెంకట నాయుడు పర్యవేక్షణలో అనంతపురము జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర అను అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించారు. అందుకు గాను శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం పరిశోధనా విభాగం వారు శ్రీ కడియాల అనిల్ కుమార్ ఆర్థిక శాస్త్ర విభాగంలో" పిహెచ్డి పట్టాను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ సంఘం సభ్యులు రామాంజనేయులు మల్లికార్జున రమేష్ ఆదినారాయణ రవిచంద్ర రామకృష్ణ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

ద్విచక్ర వాహనాలు వేలం పాట

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు అక్రమ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఈనెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కనేకల్ సెబ్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. కనేకల్ సెబ్ స్టేషన్ నందు పట్టు బడిన ద్విచక్ర వాహనాలను 28.02. తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు కణేకల్ సెబ్ స్టేషన్ నందు బహిరంగ వేలం వేయబడును. ఆసక్తి కల వారు ఆధార్ జిరాక్స్ మరియు ముందస్తు రుసుము 3వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సిందిగా తెలిపారు.

జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఆర్ యమ్ యస్ ఫంక్షన్ హాలు నందు సోమవారం సత్యసాయి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ కార్యదర్శి కరుణ కుమార్ గుప్తా, మాజీ అధ్యక్షులు కృష్ణ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రమేష్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న పాల్గొన్నారు. ఈ ఎన్నికల అబ్జర్వర్లు గా శ్రీకాకుళం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కార్యదర్శి మణి రాజు, చిత్తూరు జిల్లా కెమిస్ట్ డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ బాబు, శ్రీకాకుళం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కోశాధికారి మురళి కృష్ణ వ్యవహరించారు. సత్యసాయి జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.శివకుమార్, కార్యదర్శి గా నాగరాజు, కోశాధికారి గా అనిల్ గార్లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమం లో హిందూపురం, ధర్మవరం, కదిరి, పెనుకొండ, మడకశిర, పుట్టపర్తి నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుంది

విశాలాంధ్ర-కదిరి: వైసీపీ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని టీడీపీ అభ్యర్థి కందికుంట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదమ్మ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమితో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. టీడిపి జనసేన ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో పత్రాలను ఇంటింటికి తిరుగుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆప్యాయతగా పలకరిస్తూ తన ప్రచారాన్ని నిర్వహించారు. వైకాపాను ఇంటికి సాగనంపడానికి రాష్ట్ర ప్రజలంతా చైతన్యవంతంగా ఉన్నారని, సంసిద్ధంగా ఉన్నారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ మరో మారు అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్వీన్ భాను, రమణమ్మ, ప్రభావతి మహిళలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును సందర్శించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని రాంపురం ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సందర్శించిన సందర్భంలో అక్కడ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ కార్యకర్తలను అభినందించారు. సేవా కార్యక్రమాలు చేయడంతో పాటుగా రాబోయే పోటీ పరీక్షల్లో కష్టపడి సివిల్ సర్వీస్ వంటి పరీక్షలకు సిద్ధం కావాలని ఎన్ఎస్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వీటిపై ఒక రోజు తప్పక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసుకుందామని తెలియజేశారు. సబ్ కలెక్టర్ వాలంటీర్లకు పోటీ పరీక్షలపై సూచనలు చేయడం పట్ల ఎన్ఎస్ఎస్ పి ఓ డాక్టర్ కాంతారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా మాగోడు బ్రహ్మ రథోత్సవం

విశాలాంధ్ర-అగళి : మండల సరిహద్దు ప్రాంతం మాగోడు గ్రామంలో వెలసిన కంబద రంగనాథ స్వామి బ్రహ్మ రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏట మాఘమాసంలో కంబద రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా కంబద రంగప్ప స్వామిని పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టరు.అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు ఉత్సవ మూర్తిని ప్రత్యేక అలంకరణలో చేసిన రథంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కంబద రంగప్ప జాతర మహోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర ప్రాంతంలో పలు గ్రామాల నుంచి ఈ దేవాలయానికి వచ్చి తమ మొక్కుబడులను తీర్చుకోవడం అనవాయితీ. మడకశిర నియోజకవర్గం లోని పలు గ్రామాల యందు భక్తులు ఈ జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరై అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల భాగంగా జల దిఉత్సవం రథోత్సవం మరు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతరలో ఎక్కువ సంఖ్యలో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాలు భక్తులు హాజరై మొక్కుబడులు తీర్చుకున్నారు.

ఘనంగా బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-లేపాక్షి : మండల పరిధిలోని పంచాయతీకి చెందిన పి.సడ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శివాలయంలో బసవేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను సోమవారం శోభాయ మానంగా నిర్వహించారు. వేద పండితులు హెూమాలను నిర్వహించి వేదమంత్రాల నడుమ ప్రతిష్టించారు. గణపతి పూజ, గంగపూజ, పుణ్యాహము, దేవనాంది. రక్షాబంధనం, పంచగవ్యం, కలశస్థాపనం, అర్చన, నైవేద్యం, నీరాజనము, తీర్థప్రసాద వినియోగం. అభిషేకార్చనలు తదితర కార్యక్రమాలను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు గ్రామ సర్పంచ్ అశ్వత్థనారాయణ, ఎంపిటిసి సభ్యురాలు నాగజ్యోతి, జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి గ్రామ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

సీతారాముల విగ్రహాలకు రూ.1.40లక్షలు విరాళం

విశాలాంధ్ర-లేపాక్షి: మండల పరిధిలోని బిసలమానేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంలో విగ్రహాల ప్రతిష్ట కోసం ఆ గ్రామానికి చెందిన అంగడి ప్రకాష్ కమిటి సభ్యులకు సోమవారం అందజేసారు. 80 సంవత్సరాల క్రితం గ్రామస్థుల సహాయంతో భజన మందిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. భజన మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో సీతారాముల ఆలయాన్ని నిర్మించి సీతారాముల విగ్రహాలను ప్రతిష్టించాలనే తపనతో ముందుకు సాగారు . ఆలయ నిర్మాణానికి, సీతారాముల విగ్రహాల ప్రతిష్టించడానికి దాతలు ముందుకు రావడంతో త్వరలోనే ప్రతిష్టా కార్యక్రమం జరుగుతుందని కమిటి సభ్యులు పేర్కొన్నారు.

రైల్వే స్టేషన్ నందు శంకుస్థాపన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రైల్వే స్టేషన్లో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలను 15 కోట్ల వ్యయంతో దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఇప్పుడు ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి తో పాటు మరొక ఓవర్ బ్రిడ్జి నిర్మాణము, లిఫ్ట్ సౌకర్యము, డిజిటల్ డిస్ప్లే బోర్డులు, రైల్వే ప్లాట్ ఫారంలో షెడ్లు పెంచడం, టాయిలెట్లను తదితర ఆధునిక సౌకర్యములు అమృత్ పథకం కింద హిందూపురం రైల్వే స్టేషన్ నందు పనులు ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా సోమవారం 554 రైల్వేస్టేషన్లో పునరాభివృద్ధి మరియు 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ లు కొరకు 41 వేల కోట్లతో కొన్నిటిని ప్రారంభించి జాతికి అంకితం చేయడం, కొన్నిటికి శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్లో 46 రైల్వే స్టేషన్లో పునరాభి వృద్ధి 84 రోడ్డు నిర్మాణము కార్యక్రమాలు జరగనున్నాయి. హిందూపురం రైల్వే స్టేషన్ లో జరుగు కార్యక్రమానికి ఇన్చార్జిగా బిజెపి హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ ఏవి. రమణ మూర్తిని పార్టీ నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అసెంబ్లీ ఇన్చార్జ్ వేణు దీపిక రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డిఎస్ ఇంద్రజ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకులు రైల్వే అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శివ పార్వతీల కళ్యాణం

విశాలాంధ్ర-పామిడి : పట్టణంలోని భోగేశ్వర దేవాలయంలో సోమవారం శివ పార్వతిల కళ్యాణం కన్నుల విందుగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో శివనామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ప్రతి ఏడాది మాఘమాసం మూడో సోమవారం శివ పార్వతిలకు కళ్యాణం జరుపుట ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం గణపతి రుద్రస్వహా నవగ్రహ పార్వతి హెూమం కార్యక్రమంతో ప్రారంభించారు. శివమాల దీక్షాపరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈకార్యక్రమంను ముందుండి నిర్వహించారు. వేలాది మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆరగించారు.ఈకార్యక్రమంలో ఇఓ క్రిష్ణయ్య ఆలయచైర్మన్ మురళీధర్ గుప్తా, తెలుగు దేశం పార్టీ నాయకుడు పెరుమాళ్ళ జీవానందరెడ్డి, ఆలయ సభ్యులు నారాయణమూర్తి, వెంకటరాముడు,వెంగమ్మ, పత్తి హిమబిందు, అర్చకులు సోమశేఖర స్వామి, రామేశ్వరశర్మ, చంద్రమౌళి,అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల గౌరవాన్ని పెంచిన సీఎం జగన్

యువనేత వై.ప్రణయ్ రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణుల గౌరవాన్ని పెంచారని వైయస్సార్సీపి యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. సోమవారం ఉరవకొండ పట్టణంలో హమాలి కాలనీ ఎదురుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన త్యాగరాజ కమ్యూనిటీ హాల్ కు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి యువనేత మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి తాము అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నాయీ బ్రాహ్మణులు తలెత్తుకుని తిరుగుతున్నారన్నారు. కులం పేరుతో దూషించకుండా ప్రత్యేక జీఓను కూడా తీసుకొచ్చారన్నారు.అంతే కాక రాష్ట్రంలోని అన్ని ఆలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు చోటు కల్పించారని చెప్పారు. ఇలా జగన్ అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని వచ్చే ఎన్నికల్లో జగన్ కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సర్పంచ్ లలిత, జడ్పిటిసి సభ్యురాలు పార్వతమ్మ,ఉప సర్పంచ్ వన్నప్ప, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కాంత్, అధ్యక్షుడు భీమ్రాజ్ గౌరవ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రవిశంకర్ తో పాటు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బసవరాజు, ఏసి ఎర్రి స్వామి,చంద్రమ్మ, వీరుతో పాటు స్థానిక నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను ఘనంగా సన్మానించిన కురబ సంఘం నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి తెదేపా అభ్యర్థిగా పోటీ చేయుచున్న సవితమ్మను సోమవారం వారి కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గం కురుబ సంఘం నాయకులు సోమందేపల్లి మండల కురుబ సంఘం నాయకులు సవితమ్మను కురుబల సాంప్రదాయ పద్ధతిలో గొంగళి గొర్రె పిల్లతో ఆమెను ఘనంగా సన్మానించారు. వీరి తండ్రి రామచంద్ర రెడ్డి ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో 14 శాఖలకు మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకు ఉన్నదని సవితమ్మ కూడా ఉన్నత స్థానాలకు ఎదగాలని, కురుబక్కులస్తులందరూ ఆమెకు వెన్నుదన్నుగా ఉండి సహాయం చేస్తామని, కులంలో చంద్రబాబు నాయుడు టికెట్ కేటాయించడం సంతోషదగ్గ పరిణామం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ కురుబ కులస్తులు రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నందు మాజీ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సర్పంచ్ శ్రీనివాసులు,రామాంజనేయులు, రవీంద్ర ప్రసాద్, చంద్రశేఖర్,రవి,వెంకటేశులు,ఆదినారాయణ,పెద్ద ఎత్తునకురుబ కులస్తులు పాల్గొన్నారు.

అన్నదానానికి సరుకులు తరలింపు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : కర్నూలు జిల్లా, కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామంలో శ్రీసాయి సేవాశ్రయంలో వారం రోజుల పాటు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి బొమ్మనహాళ్ మండలం దేవగిరి గ్రామస్తులు, భక్తులు రూ.5 లక్షల విలువ లైన ఆహార వస్తువులను సోమవారం రెండు ట్రాక్టర్ లో తరలించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆశీస్సులతో 13 సంవత్సరాల నుంచి బియ్యం, వంట నూనె, కందిబాల్లు, శనగబ్యాళ్లు, చక్కెర, బెల్లం తదితర వంట వస్తువులను పంపిస్తున్నామని తెలిపారు. కొంతమంది భక్తులు పాదయాత్రగా వెళ్లి అక్కడ వారం రోజుల పాటు జరిగే అన్నదానం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.